# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 54, EDITOR:CHERUKU UPENDAR, DATE : FRIDAY 16 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 54, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శుక్రవారం 16 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

జూన్ 17వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది.దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ టూర్ ఖరారైంది. ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించనున్న కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ . మిగతా 2లో...

## కలకలం రేపుతున్న ఐటీ దాడులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




తెలంగాణ బీఆర్ఎస్ కీలక నేతల నివాసాలు, కార్యాలయాలపై ఇన్ కంట్యాక్స్ దాడులు కలకలం రేపాయి. వరుసగా ముగ్గురు కీలక నేతల ఇళ్లు, ఆఫీసులు, వ్యాపార సంస్థల్లో ఐటీ దాడులతో ఒక్క సారిగా రాజకీయ వేడి రగులుకుంది. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఐటీ దాడుల సంఖ్య తగ్గిపోయింది. మరీ ముఖ్యంగా కొంత కాలం కిందట బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా జరిగిన దాడుల తీవ్రత పూర్తిగా తగ్గిపోవడం వెనుక బీజేపీ కేసీఆర్ కూడా విమర్శలు బంద్ చేయడమే కారణమన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా సాగుతోంది. ఒకే సారి ముగ్గురు బీఆర్ఎస్ కీలక నేతలు లక్ష్యంగా ఐటీ దాడులు జరగడం సంచలనం సృష్టించింది. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల నివాసాలు, కార్యాలయాలలో దాదాపు 50 ఐటీ బృందాలు సోదాలు చేపట్టారు. వీరి నగదు లావాదేవీలపైన ఐటీ అధికారులు దృష్టి పెట్టారు. ఈ ముగ్గురూ బీఆర్ఎస్ కి చెందిన నగదును తమ వ్యాపార సంస్థల ద్వారా సర్క్యూలేట్ చేస్తున్నారన్న మిగతా 2లో...

## సిట్టింగ్‌లకు ఫిట్టింగ్‌లేనా..!

- దగ్గరపడుతున్న అసెంబ్లీ ఎన్నికలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో మొదలైన టెన్షన్
- మాస్టర్ స్కెచ్ తో కేసీఆర్ ముందడుగు
- సర్వేల ఆధారంగానే టికెట్లు




వరంగల్- ప్రభాత సూర్యుడు

అసెంబ్లీ ఎన్నికల టైం దగ్గరపడుతున్న వేళ అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. టికెట్లపై ఫిట్టింగ్ పెడుతూ.. ఇప్పటికే ఆ పార్టీ అధినేత కేసీఆర్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో? కొందరిలో గుబులు మొదలైందన్న చర్చ ఓరుగల్లు రాజకీయాల్లో గట్టిగా వినిపిస్తోంది కేసీఆర్..... వ్యూహాలు రచించటంలో దిట్ట..! ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ... ప్రత్యర్థి పార్టీలను ఈజీగా బోల్తా కొట్టించేస్తారు..! సూటిగానే పదునైన మాటలతో... టార్గెట్ చేసి ఏకిపారేస్తారు.. ! కాస్త సైలెన్స్ గా ఉన్నారంటే... ఏదో మాస్టర్ స్కెచ్ తో ముందుకువస్తారన్నట్లు ఉంటుంది ఆయన తీరు..! ఆయన తీసుకొనే కొన్ని నిర్ణయాలు సొంత పార్టీకి కూడా అర్థం కాకుండా ఉంటాయి..! ఇటీవలే సిట్టింగ్ లకు ఫిట్టింగ్ మిగతా 2లో...

## 9 రాష్ట్రాలకు బిజోయ్ అలెర్ట్

ముంబై- ప్రభాత సూర్యుడు



బిపర్‌జోయ్ తుఫాన్ దెబ్బకు అరేబియా సముద్రం అల్లకల్లోలంగా మారింది. భీకర తుఫాన్ తో గుజరాత్ వణికిపోతోంది. ఈ విపత్తుతో ద్వారాకా, సోమనాథ్ ఆలయాలను మూసివేశారు. ద్వారకా ఆలయ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. కచ్ జిల్లా జఖావు రేవు సమీపంలో తుఫాన్ కేంద్రీకృతం అయింది. తీవ్రరూపం దాల్చిన బిపర్‌జోయ్ దాటికి ముంబై సముద్రం అంతా అల్లకల్లోలలంగా ఉంది. సముద్రం నుంచి నీరు బయటకు పొర్లి వస్తోంది. తీవ్రమైన ఈదురుగాలులతో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వాతావరణ శాఖ ఊహించినట్లుగానే తుఫాన్ తీవ్రతరం అయింది. కచ్ వైపు బిపర్‌జోయ్ తుఫాన్ దూసుకువస్తుండటంతో 9 రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు.బిపర్‌జోయ్ తుఫాన్ కచ్ తీరం వైపు దూసుకొస్తుందని.. ఇది బీభత్సం సృష్టించే అవకాశముందని అధికారులు తెలిపారు. తుఫాన్ కారణంగా గుజరాత్ అల్లకల్లోలంగా మారింది. సాయంత్రం 4నుంచి 8గంటల మధ్య బిపర్‌జోయ్ తీరం దాటే అవకాశముంది. తీరం దాటే సమయంలో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో ఈదు రుగాలులు వీస్తాయని హెచ్చరిస్తున్నారు. తుఫాన్ ఊహించని రీతిలో ఉంటే దానికి తగ్గ సహాయక కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని త్రివిధ దళాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదేశించారు. మరోవైపు సిబ్బంది సన్నద్ధతపై గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తుపాను ధాటికి 5గురు మృతిబిపార్‌జాయ్ తుపాను అప్పుడే విధ్వంసం మొదలు పెట్టింది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది.

జామ్‌నగర్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 5గురు మిగతా 2లో...

## తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా బండి సంజయ్

### తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని మార్చేది లేదని బీజేపీ జాతీయ నాయకత్వం స్పష్టత ఇచ్చినట్లు తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ తెలిపారు. ఈ నెల 25న బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ మిగతా 3 లో...

## ఎన్నికల అడుగులు...

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అంచనాలకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటిం చనుంది. తెలంగాణలో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై అంచనా కోసం భారత ఎన్నికల సంఘం ప్రతినిధి బృందం మూడు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనుంది. రాష్ట్ర ఎన్నికల సన్నద్ధతపై చర్చించి అంచనా వేయడానికి సీఈవో వికాస్ రాజ్ బుధవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) అంజనీ కుమార్‌తో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మిగతా 2లో...

## జోగు రామన్నకాదు.. జోకుడు రామన్న

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్నను జోకుడు రామన్న అంటే బాగుంటదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జోగు రామన్న చెల్లని రూపాయని కేసీఆర్ నిర్ణయించారని.. అందుకే జోగు రామన్నకి మళ్లీ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. ఆదిలాబాద్‌కు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. ఆదిలాబాద్ జిల్లాను కాంగ్రెస్ దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ మంత్రి ఉన్నా అక్కడి ప్రజలకు ఇల్లు రాలేదన్నారు.

మిగతా 3లో...

## సిద్దిపేటలో ఐటీ హబ్..

### ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, హరీష్ రావు

మెదక్- ప్రభాత సూర్యుడు




సిద్దిపేటలో మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ పర్యటిచారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రం సమీపంలోని నాగులబండలో రూ.63 కోట్ల వ్యయంతో నిర్మించిన ఐటీ హబ్‌ను మంత్రి హరీష్ రావుతో కలిసి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఐటీ టవర్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. పరోక్షంగా 4 వేల మందికి మిగతా 2లో...

## పొంగులేటీ... నాన్చుడు ఏందీ

ఖమ్మం- ప్రభాత సూర్యుడు



తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా పొంగులేటి హాట్ టాపిక్ గా మారారు.. బిఆరెస్ నుండి బహిష్కరణ తరువాత పొంగులేటి ఏ పార్టీలోకి వెళ్తున్నరు.. ఏ పార్టీలోకి వెళ్తే లాభం.. ఆయన వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్ని స్థానాలు గెలుచుకోవచ్చు అని అన్ని పార్టీలు బేరిజు వేసుకోవడంతో పాటు వారిని పార్టీలోకి ఆహ్వానించడానికి కూడా అన్ని పార్టీలు ముందున్నాయి.. ఇదే అంశం రాష్ట్ర వ్యాప్తంగా కూడా పెద్ద చర్చనే జరుగుతుంది.. అయితే ప్రస్తుతం పొంగులేటి ఏ పార్టీ లో చేరుతున్నారనే సాగదిత ధోరణి మొదటికే మోసం వచ్చేలా కనిపిస్తుంది.. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనలు నిర్వహించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి సలహాలు, సూచనలు తీసుకున్నారు.. ఏ పార్టీలో చేరాలి కొత్త పార్టీ పెడితే ఎలా ఉంటుంది అనే దానిపై కూడా తీవ్రంగా మంతనాలే జరిగాయి.మరోవైపు పొంగులేటి మొదట్లో బీజేపీ లోనే చేరుతున్నారనే మిగతా 2లో...

## బ్రిజ్ భూషణ్ పై 1000 పేజీల చార్జీషీటు

న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు



గత కొన్నినెలలుగా రెజ్లర్లు చేస్తున్న ఆందోళనల్లో భాగంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్.. తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో నమోదైన కేసులో.. ఎట్టకేలకు ఢిల్లీ పోలీసులు వెయ్యి పేజీల భారీ ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై నమోదైన కేసుల్లో రెండు బెయిలబుల్ నేరాలతోపాటు మరో నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద అభియో గాలు నమోదు చేశారు. అయితే ఈ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్‌కు పోక్సో కేసులో ఢిల్లీ పోలీసులు క్లీన్ చీట్ ఇచ్చారు. లైంగిక మిగతా 2లో...

## బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థిని మృతి



అదిలాబాద్- ప్రభాత సూర్యుడు

బాసర ఆర్జీయూకేటీలో ఏం జరుగుతోంది. వరుసగా విద్యార్థుల మరణాలు కలకలం రేపుతున్నాయి. వారం వ్యవధిలోనే మిగతా 3లో...

## కలకలం రేపుతున్న
# ఐటీ దాడులు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపణలతో సోదాలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. మర్రి జనార్ధన్ రెడ్డికి.. వస్త్ర, జ్యూయలరీ వ్యాపారాలు ఉన్నాయి. కొత్త ప్రభాకర్ రెడ్డి సీఎం నియోజకవర్గం గజ్వేల్ ను చూసుకుంటున్నారు. సీఎం తరపున ఆయనే అన్నీ చక్క బెడుతూ ఉంటారు. పైళ్ల శేఖర్ రెడ్డికి రియల్ ఎస్టేట్ కంపెనీలతో పాటు కంపెనీలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ముగ్గురి నివాసాలు కార్యాలయాలపై ఐటీ దాడులు బీఆర్ఎస్ లో కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలపై దర్యాప్తు సంస్థలు నజర్ ఇటీవలి కాలంలో బీజేపీతో ఆ పార్టీ ఒక అవగాహనకు వచ్చిందన్న ప్రచారం ఇటీవలి కాలంలో జోరుగా సాగుతుండటం అదీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. కమలం పార్టీకి ఒకింత ఇబ్బందికరంగా మారింది. ఒక వైపు కేసీఆర్ మోడీ, బీజేపీ లక్ష్యంగా విమర్శలకు చుక్క పెట్టేయడం, అదే సమయంలో ఢిల్లీ మద్యం కుంభకోణంలో తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె కవితపై దర్యాప్తు సంస్థల విచారణ వేగం మందగించడంతో బీజేపీ, బీఆర్ఎస్ లు ఒక గూటి పక్షులే అన్న భావన పొలిటికల్ సర్కిల్స్ లో వ్యక్తం అయ్యింది. అయితే ఇప్పుడు ఐటీ అధికారులు ముగ్గురు బీఆర్ఎస్ నేతల నివాసాలూ , కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తుండటం, ఆ సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు కేంద్ర బలగాలను భద్రతగా తెచ్చుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పైగా ఈ సోదాలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు సరిగ్గా ఒక్క రోజు ముందు జరగడం ఆ ప్రాధాన్యతను మరింత పెంచింది.కొండాపూర్ లోని లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్ విల్లాస్ లోని కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో బుసోదాలు జరుగుతున్నాయి. అదే సమయంలో ఆయన కార్యాలయాలలో కూడా సోదాలు జరుగుతున్నాయి. అలాగే జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లోని మర్రి జనార్ధన్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఐటీ అధికారులు సోదాలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలతో పాటు నగరంలోని వివిధ రియలెస్టేట్ సంస్థల కార్యాలయాలు, షాపింగ్ మాల్స్ లో కూడా రెయిడ్స్ జరుగుతున్నాయి.

## ఎన్నికల అడుగులు...

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో శాసనసభకు జరగనున్న సాధారణ ఎన్నికల గురించి జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్ల సంసిద్ధతను అంచనా వేయడానికి ఈ సమావేశం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈసీఐ తెలిపింది. రాబోయే ఎన్నికల ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, వికాస్ రాజ్ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధి బృందం పర్యటనను ప్రకటించారు.సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ల నేతృత్వంలోని ప్రతినిధి బృందం జూన్ 22-24 వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో ఉంటుంది. రాబోయే ఎన్నికలకు సంసిద్ధతను అంచనా వేయనుంది.ఈసీఐ ప్రతినిధి బృందం ముందుగా సీఈవో, స్పెషల్ పోలీస్ నోడల్ ఆఫీసర్, సీఏపీఎఫ్ నోడల్ ఆఫీసర్‌తో కీలకమైన సమావేశాలలో పాల్గొంటుంది. ఈ చర్చలు ఎన్నికల భద్రతకు సంబంధించిన అంశాలు, వ్యూహాలను పరస్పరం మార్పిడి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాయి' అని ఈసీఐ పేర్కొంది.'ఆ తర్వాత ఈసీఐ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఆదాయపు పన్ను (సీబీడీటీ), ఎన్సీబీ, ఎక్సైజ్ శాఖ, జీఎస్టీ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీతో సహా వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో విస్తృతమైన సంప్రదింపులు జరుపుతుంది. ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సమన్వయాన్ని పెంపొందించడం ఈ సమావేశాల లక్ష్యం..' అని వివరించింది.

## పొంగులేటీ... నాన్చుడు ఏందీ

(మొదటిపేజీ తరువాయి)

వార్తలు వినిపించాయి. బీజేపీ నేత ఈటెల సైతం పలుమార్లు పొంగులేటితో భేటీ కావడంతో ఇక బీజేపీలోకే ఫైనల్ అనుకున్నారు.. బిఆరెస్ అసమ్మతి నేతలు, తెలంగాణ ఉద్యమకారులతో పొంగులేటి భేటీ అయి కొత్త పార్టీపైన కూడా చర్చ జరిగింది.. కర్ణాటక ఫలితాల వరకు వేచి చూసిన పొంగులేటి అక్కడ కాంగ్రెస్ భారీ మెజారిటీ తో గెలిచిన తరువాత తన చూపు కాంగ్రెస్ వైపు పడింది.. కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ టీం తో కూడ మంతనాలు జరిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.. పొంగులేటి కాంగ్రెస్‌లో చేరడమే తరువాయి అని, మీడియా సమావేశం ఉండబోతుందని అనుకునే లోపే వాయిదా పడుతూ వస్తుందని ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు పొంగులేటిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పొంగులేటి నాన్చుడు ధోరణిపై ఖమ్మం కాంగ్రెస్ నేతల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. రేణుక చౌదరి, వి.హనుమానంతరావు లాంటి వారు బహిరంగగానే విమర్శలు చేస్తున్నారు.. పార్టీ లో చేరితే చేరాలి కానీ ఇంత హైప్ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు.. గతంలో పొంగులేటి లేకున్నా ఖమ్మం లో 8 సీట్లు గెలిచిన ఘనత కాంగ్రెస్ ది అని.. తాము ఇప్పుడు కష్టపడ్డ ఖమ్మం క్లీన్ స్విప్ చేస్తామని ఖమ్మం నేతలు గుసగుసలాడుతున్నారాట.. అంత గొప్ప లిడర్ అయితే బిఆరెస్‌ని ఎందుకు గెలిపించుకోలేకపోయాడని ఆ జిల్లా నేతలు గాంధీ భవన లో తమ బాధ చెప్పుకుంటున్నారట. కర్ణాటక గెలుపుతో ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్.. పొంగులేటి చేరికతో జోష్ వస్తుంది అనుకుంటే.. ఆయన నాన్చుడు ధోరణి మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంది..

# సిట్టింగ్‌లకు ఫిట్టింగ్‌లేనా..!

(మొదటిపేజీ తరువాయి)

పెడుతూ టికెట్ల విషయంపై కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సర్వేల ఆధారంగానే టికెట్లు అని చెప్పిన కేసీఆర్... క్లియర్ కట్ గా హెచ్చరికలు పంపించేశారు. జాగ్రత్తగా పని చేసుకోవాలని? లేకపోతే మీకే నష్టమంటూ ఓ హింట్ కూడా ఇచ్చారు. సీన్ కట్ చేస్తే... ఈ వేడి కాస్త ఓరుగల్లు బీఆర్ఎస్ ను కూడా తాకింది. అధినేత హెచ్చరికల నేపథ్యంలో.... నాటి నుంచే ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైందని తెలుస్తోంది. ఈసారి మళ్లీ టికెట్ వస్తుందా..? అధినేత ఆలోచన ఎలా ఉంది..? చివరి నిమిషంలో హ్యాండ్ ఇస్తే ఎలా..? అనే ప్రశ్నలు వారి మదిని తొలిచివేస్తున్నాయన్న టాక్ గట్టిగా వినిపిస్తోంది.ఉద్యమాల జిల్లాగా పేరు ఉన్న ఓరుగల్లు అధికార బీఆర్ఎస్ కు అడ్డా అని చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు నుంచి కూడా ఇక్కడ బీఆర్ఎస్ కు పట్టు ఉంది. 2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ అధిక్యత ప్రదర్శించిన జిల్లా వరంగల్ జిల్లానే. ప్రస్తుతం ఉన్న బలాన్ని చూస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాల అభ్యర్ధులతోపాటు 11 అసెంబ్లీ సీట్లు గులాబీపార్టీ కోటాలోనే ఉన్నాయి. ఇవే కాక 8 ఎమ్మెల్సీలు ఆరు జిల్లా పరిషత్‌లను సొంతం చేసుకొని మిగిలిన రాజకీయ పార్టీలకు ఏ మాత్రం అందనంత అధిక్యత ప్రదర్శిస్తోంది. ఇదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగ్ లతో పాటు ముఖ్య నేతలు కూడా టికెట్ల ఆశలు పెంచుకున్నారు. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉండగా... పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేక నెలకొని ఉండటంతో.... ఈ సారి సీన్ మారే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాల్లో 11 స్థానాల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండగా.. వీటిలో ఇప్పుడు పలు అసెంబ్లీ స్థానాల్లో ఇతర పార్టీలు బలపడ్డాయన్న సర్వే రిపోర్టులు గులాబీ పార్టీకి అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పలు సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు కూడా అధినాయకత్వానికి చేరినట్లు వార్తలు వినిపినిస్తున్నాయి. అయితే అలాంటి పరిస్థితికి అవకాశం రాకుండా... చెక్ పెట్టాలని గులాబీ బాస్ కేసీఆర్ భావిస్తున్నారట..! సర్వేల్లో ఎవరైతే వెనకబడి ఉన్నారో వారికి టికెట్ల నిరాకరించి... కొత్తవారికి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారట! ఇదీ కాస్త సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బుగులు పుట్టిస్తున్నట్లు అయింది. ఇప్పటికే అధినేత హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో... కొందరు ఎమ్మెల్యేల్లో కంటి మీద కనుకు రాని పరిస్థితిగా ఉందన్న చర్చ వినిపిస్తోంది.ఓరుగల్లు నగర విషయానికొస్తే... తూర్పు సీటు విషయంలో గట్టిగా చర్చ జరుగుతోంది. ఇక్కడ్నుంచి ఓ ఎమ్మెల్సీ బరిలో నిలిచే అవకాశం ఉందన్న లీక్ లు బయటికి వస్తున్నాయి. ఇక ఎర్రబెల్లి, వినయ్ భాస్కర్, ఆరూరి రమేశ్ తో పాటు రెడ్యా నాయక్ వంటి నేతలకు టికెట్ల విషయంలో ఇబ్బందులు లేనప్పటికీ... మిగతా ఎమ్మెల్యేల విషయంలో మార్పులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. భూపాలపల్లి నుంచి మాజీ స్పీకర్ మధుసూదన చారి పోటీ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ గండ్ర ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక జనగాం అభ్యర్థి మారుస్తారని... ఇక్కడ నుంచి అదే పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పోటీ చేస్తారన్న వార్తలు వినిపిస్తున్నాయి.

ఇక ఎంపీ కవిత... ఈసారి అసెంబ్లీ బరిలో ఉంటారని... ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో పడ్డారు. ఆమె మహబూబాబాద్ సీటుపై కన్నేశారు. అయితే శంకర్ నాయక్ కు మరోసారి టికెట్ ఇస్తారా లేదా అనేది కూడా చర్చ నడుస్తోంది. ఇక ములుగు సీటు కాంగ్రెస్ ఖాతాలో ఉండగా...ఈసారి ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఇక్కడ్నుంచి ఓ మహిళా ప్రజాప్రతినిధి (జెడ్పీటీసీ)పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక స్టేషన్ ఘన్ పూర్ లోనూ ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ అన్నట్లు ఉంది.మొత్తంగా కేసీఆర్ హెచ్చరికలు ఇవ్వటం... కొందరు ఎమ్మెల్యేలకు ఫిట్టింగ్ పెట్టేలాగే కనిపిస్తోంది. అదే జరిగితే ఓరుగల్లు బీఆర్ఎస్ ల్లో పలువురు ఔట్ అయ్యే అవకాశం ఉంది. మరోసారి ఎవరికి టికెట్లు ఇస్తారు..? ఎవర్ని పక్కనపెడతారనే దానిపై అంచనాలు కూడా బయటికి వస్తున్నాయి. వీటిల్లో ఏది నిజమవుతుందనేది చూడాలి?!

# 9 రాష్ట్రాలకు బిజోయ్ అలెర్ట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్డీఆర్ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. "తుపాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్‌కోట్‌లో 2 టీమ్స్, జామ్‌నగర్‌లో ఓ టీమ్ సిద్ధంగా ఉంది. వీటితో పాటు 4-5 రిజర్వ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశాం. ఇళ్లు ధ్వంసం కాకుండా చూడడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 3-6 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం"పెద్ద ఎత్తున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారీ షిప్స్‌ని పంపించింది ఎన్డీఆర్ఎఫ్. కొందరు గర్భిణీల పరిస్థితి విషమంగా ఉండటం వల్ల ఆసుపత్రులకు తరలించారు. దాదాపు 15 ప్రాంతాల్లో రిజర్వ్ టీమ్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. 25 ఏళ్ల తర్వాత గుజరాత్ తీరాన్ని దాటబోతున్న తొలి తుపాను బిపర్జోయ్. గుజరాత్ తర్వాత రాజస్థాన్‌కు చేరుకునే అవకాశం కూడా ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ తుఫాను గత 10 సంవత్సరాల్లో తుపానుల రికార్డును బద్దలు కొట్టనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బిపర్జోయ్ తుపాను వల్ల ఇప్పటి వరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుపాను బిపర్జోయ్.. వేగంగా తీవ్ర తుపానుగా మారింది. తుపాను కారణంగా జూన్ 15న అంటే ఈరోజు పిడుగులు పడే అవకాశం ఉంది. జూన్ 15వ తేదీన తుపాను జఖౌ ఓడరేవు (గుజరాత్), మాండ్వి (గుజరాత్), కరాచీ (పాకిస్తాన్) మీదుగా మధ్యాహ్నం వరకు తీరం దాటబోతోంది. జూన్ 16న రాజస్థాన్ చేరుకునే అవకాశం ఉంది. ఐఎండీ ప్రకారం గరిష్ట గాలి వేగం 125 - 135 కిలోమీటర్ల వేగం నుంచి 150 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ప్రాణనష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడుతున్నాయి. 46 వేల మంది సురక్షిత ప్రదేశాలకు తరలింపుపార్జాయ్ తుపాను వేగం పెరిగింది. కొన్ని గంటల్లోనే గుజరాత్ తీర ప్రాంతాన్ని గట్టిగా తాకనుంది. తుపాను ఇంకా తీరాన్ని తాకముందే విధ్వంసం మొదలైంది. పలు చోట్ల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి. కచ్, సౌరాష్ట్ర, మాండ్వితో పాటు గుజరాత్‌లోని దాదాపు 8 జిల్లాల్లో ప్రభావం కనిపించనుంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఎటఆ రెడ్ అలెర్ట్ ప్రకటించింది.. మాండ్విలో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. ఈ శబ్దాలు అక్కడి ప్రజల్ని భయపెడుతున్నాయి. అత్యంత భయంకరంగా వీస్తున్న ఆ గాలుల తాకిడిని తట్టుకోవడం కష్టమే అంటున్నారు అధికారులు. బయటే కాదు. ఇంట్లో కూర్చున్నా కూడా గాలి వీస్తున్న శబ్దాలు చెవుల్లో మారుమోగుతున్నాయంటే...అక్కడ ఏ స్థాయిలో తుపాను ప్రభావం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. రహదారులన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. షాప్స్ అన్నీ మూసేశారు. టూరిస్ట్‌లను ఎక్కడికక్కడే ఆపేశారు అధికారులు. టూరిస్ట్ ప్లేసెస్‌నీ మూసేశారు. పర్యాటకులంతా హోటళ్లలోనే ఉండాలని అధికారులు ఆదేశించారు. బిపార్జాయ్ తుపాను అప్పుడే విధ్వంసం మొదలు పెట్టింది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది. జామ్‌నగర్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 5గురు ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్డీఆర్ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. "తుపాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్‌కోట్‌లో 2 టీమ్స్, జామ్‌నగర్‌లో ఓ టీమ్ సిద్ధంగా ఉంది. వీటితో పాటు 4-5 రిజర్వ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశాం. ఇళ్లు ధ్వంసం కాకుండా చూడడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 3-6 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం"46 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు వెల్లడించారు. అంతే కాదు. 20 వేల పశువులనూ సురక్షిత ప్రదేశాలకు తరలించినట్టు తెలిపారు. ప్రత్యేకంగా షెల్టర్ హోమ్‌లు ఏర్పాటు చేశారు. నిత్యావసర సరుకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ అందుబాటులో ఉంచారు అధికారులు. బలమైన గాలులు వీచి రోడ్లకు అడ్డంగా వాహనాలు, చెట్లు పడిపోయే ప్రమాదముందని ఎటఆ హెచ్చరించింది. ఈ రోడ్స్‌ని క్లియర్ చేసేందుకు 50 టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం జకావ్ పోర్ట్ నుంచి 165 కిలోమీటర్ల దూరంలో ఉంది తుపాను. అటు ద్వారకా నుంచి 195 కిలోమీటర్లు, పోర్‌బందర్‌కి 275 కిలోమీటర్లు, పాకిస్థాన్‌లోని కరాచీ నుంచి 255 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. మాండ్వి, ద్వారకాలో ఇప్పటికే బలమైన గాలులు వీస్తున్నాయి. సౌరాష్ట్ర, కచ్, జకావ్ పోర్ట్‌ని గట్టిగానే తాకనుంది బిపార్జాయ్. ఇక్కడికి చేరుకునే సమయానికి గంటకు 115-120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలున్నాయి.

# సిద్దిపేటలో ఐటీ హబ్..

(మొదటిపేజీ తరువాయి)

ఉపాధి అందుతుందని అన్నారు. 15 అంతర్జాతీయ కంపెనీలు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయని వెల్లడించారు.ఇంతకు ముందు పట్టణ శివారు ఇర్కోడులో రూ.6కోట్లతో నూతనంగా నిర్మించిన ఆధునిక కబేళా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా ఉత్పత్తులు, ఇర్కోడ్ నాన్ వెజ్ ఆకుకూరలు, పంచాయతీరాజ్ శాఖ సేంద్రీయ ఎరువుల స్టాళ్లను ప్రారంభించారు.

అనంతరం సిద్దిపేట పట్టణంలో బిటి, సిసి రోడ్లు, నర్సాపూర్ కప్పలకుంటలో సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నర్సాపూర్‌లో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశారు. స్వచ్ఛ బడిని సందర్శించారు. మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ () సిద్దిపేటలోపర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభిస్తున్నారు. పట్టణ శివారు ఇర్కోడ్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడ్రన్ స్లాటర్ హౌస్‌ను, అందులో ఏర్పాటు చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా ఉత్పత్తులు, ఇర్కోడ్ నాన్‌వెజ్ పచ్చళ్లు, పంచాయతీరాజ్ శాఖ సేంద్రియ ఎరువుల స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, తదితతలు పాల్గొన్నారు.అనంతరం సిద్దిపేట పట్టణంలో బీటీ, సీసీ రోడ్లకు, నర్సాపూర్ వద్ద గల కప్పలకుంట సుందరీకరణ పనులకు శకుస్థాపన చేశారు. ఆ తర్వాత నర్సాపూర్‌లో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. స్వచ్ఛ బడిని సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు సిద్దిపేట జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న నాగులబండ వద్ద నిర్మించిన ఐటీ టవర్‌ను ప్రారంభించనున్నారు.

## బ్రిజ్ భూషణ్ పై
# 1000 పేజీల చార్జీషీటు

(మొదటిపేజీ తరువాయి)

వేధింపుల ఆరోపణలు చేస్తున్న ఏడుగురు రెజ్లర్లలో ఒకరు మైనర్ అని.. ఆమెపైనా బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడ్డాడని ఆ మైనర్ తండ్రి మొదట ఫిర్యాదు చేయడంతో ఏప్రిన్ 28 న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో బ్రిజ్ భూషణ్‌పై పోక్సో చట్టం కింద కూడా కేసు పెట్టారు. అయితే తర్వాత ఆమె మైనర్ కాదని.. ఆమె తండ్రి తన కేసును వెనక్కి తీసుకున్నారు. దీంతో ఆయనపై పోక్సో కేసును కొట్టివేయాలని కోరుతూ పాటియాలా హౌస్ కోర్టుకు 500 పేజీల నివేదికను ఢిల్లీ పోలీసులు సమర్పించారు. దీనిపై జులై 4 వ తేదీన కోర్టులో విచారణ జరగనుంది.రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్‌గా ఉన్న బ్రిజ్ భూషణ్.. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని గత కొన్ని నెలలుగా అగ్రశ్రేణి రెజ్లర్లు తీవ్ర ఆందోళనలు చేపట్టారు.

ఇందులో భాగంగానే ఏడుగురు మహిళా రెజర్లు బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీలోని కన్నాట్ ప్యాలెస్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆరుగురు మహిళా రెజర్లతో ఏప్రిల్‌లో తొలి ఎఫ్ఐఆర్ నమోదైంది. మరో రెజ్లర్ మైనర్ అని.. ఆమె పైన కూడా బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆమె తండ్రి ఫిర్యాదు చేయడంతో ఏప్రిల్ 28 న రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఆ తర్వాత ఆమె మైనర్ కాదని తర్వాత తండ్రి వెల్లడించాడు. దీంతో పోక్సో కేసును తొలగించాలని కోరుతూ ఢిల్లీ పోలీసులు కోర్టుకు నివేదిక సమర్పించారు.ఇటీవల కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా బ్రిజ్ భూషణ్‌పై జూన్ 15 లోపు ఛార్జిషీట్ దాఖలు చేస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో రెజ్లర్లు తమ నిరసనలను తాత్కాలికంగా విరమించారు. అయితే తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తీర్చకపోతే ఈ ఏడాది జరగనున్న ఏషియన్ గేమ్స్‌ను బాయ్‌కాట్ చేస్తామని రెజ్లర్లు హెచ్చరించారు. మరోవైపు.. రెజ్లింగ్ ఫెడరేషన్‌కు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ వెల్లడించింది. ఈ ఎన్నికలకు సంబంధించి జమ్ము కశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రిటర్నింగ్ అధికారిగా నియమించింది. జూలై 6 న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు ఎన్నికలు నిర్వహించి కొత్త ప్యానెల్‌ను ఎన్నుకోనున్నట్లు వెల్లడించింది.

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

(సీజీపీ)కు ముఖ్యఅతిథిగా హాదరుకానున్నారు. ఈ మేరకు డిఫెన్స్ విభాగం ఒక ప్రకటనలో వివరాలను తెలిపింది. దుండిగల్‌లోని అకాడమీలో జరగనున్న ఈ పరేడ్‌కు సంబంధించి వివిధ శాఖలకు చెందిన ఫ్లైట్ క్యాడెట్లకు ప్రీ కమిషనింగ్ ట్రైనింగ్ ఇప్పటికే పూర్తైనట్లు ప్రకటించింది.పరేడ్ కార్యక్రమం తర్వాత... శిక్షణలో ప్రతిభ చూపిన క్యాడెట్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ర్యాంకులు, అవార్డులు అందజేయనున్నారు. ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్‌గార్డ్స్, వైమానిక దళ క్యాడెట్లు, మన దేశంతో స్నేహపూర్వకంగా ఉండే సరిహద్దు దేశాలకు చెందిన క్యాడెట్లకు 'వింగ్స్', 'బ్రెవెట్స్'ను రాష్ట్రపతి ప్రదానం చేస్తారని అధికారులు తెలిపారు.

సంపాదకీయం

## ప్రారంభమైన కూడికలు.. తీసివేతలు

రాజకీయాలలో శాశ్వత మిత్రులు ఉండరు, శాశ్వత శతృవులు ఉండరు. కానీ శాశ్వత ప్రయోజనాలు ఉంటాయి. అందుకే రాజకీయ శతృ, మిత్ర సంబంధాలు ఎప్పటికప్పుడు మారి పోతుంటాయి. బీజేపీ విషయాన్నే తీసుకుంటే, ఒకప్పుడు కమల దళం సారథ్యంలో ఏర్పడిన ఎన్డీఎ కూటమిలో భాగస్వామ్య పార్టీలుగా ఉన్న మిత్ర పక్షాలు చాలా వరకు ఇప్పుడు ఆ కూటమిలో లేవు. వాజ్ పేయి హయాంలో దాదాపు 30 వరకూ ఉన్న ఎన్డీయే భాగస్వామ్య పర్టీలలో చాలా పార్టీలు ఇప్పుడు బీజేపీతో కలిసి నడవడం లేదు.ఎన్డీయే నుంచి బయటకు వచ్చేశాయి. వాజ్ పేయి మిత్ర ధర్మాన్నీ, సంకీర్ణ ధర్మాన్నీ మనసా వాచా కర్మణా అనుసరించారు. అందుకే మధ్యమధ్యలో పొరపొచ్చాలు వచ్చినా ఎన్డీయే సర్కార్ కు ఆయన అయిదేళ్లూ సారథ్యం వహించి విజయవంతంగా నడిపించారు. ఇక 2014లో సంపూర్ణ మెజారిటీ సాధించినా మోడీ కూడా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పాటు చేశారు.2019 ఎన్నికలలో అంతకు మించి మెజారిటీ స్థానాలు సాధించినా మోడీ సంకీర్ణ ప్రభుత్వం వైపే మొగ్గు చూపారు. అయితే ప్రస్తుత మోడీ సర్కార్ లో బీజేపీయేతర పార్టీల కు చెందిన మంత్రుల సంఖ్య రెండూ మూడుకు మించలేదు. అలాగే మోడీ హయాం వచ్చిన తరువాత ఎన్డీయే నుంచి మిత్రపక్షాలు ఒక్కటొక్కటిగా బయటకు వెళ్లిపోయాయి. ప్రస్తుతానికి మిగిలిన పార్టీలు చాలా చాలా తక్కువ. వాజ్ పేయి హయాంలో బీజేపీకి అత్యంత విశ్వసనీయ మిత్రపక్షంగా గుర్తింపు పొందిన తెలుగుదేశం.. మోడీ ప్రధానిగా ఉన్న సమయంలో కూడా అదే పాత్ర పోషిస్తుందని భావించినా.. ఆ మైత్రి పూర్తిగా ఐదేళ్లూ సాగలేదు. ఇందుకు మోడీ వ్యవహారశైలి, అహంభావంతో వ్యవహరించడమే కారణం. ఒకప్పుడు బీజేపీకి అత్యంత విశ్వసనీయ మిత్ర పక్షంగా ఉన్న తెలుగుదేశం మొదలు భావసారుప్యత ఉన్న శివసేన, అకాలీ దళ్ సహా అనేక పార్టీలు బయటకు వెళ్లి పోయాయి.వెళ్లిపోయాయి అనడం కంటే ఆయా పార్టీలకు మోడ్ షా జోడీ, పొమ్మన కుండా పొగబెట్టి బయటకు పంపారని చెప్పాలి. 2014ఎన్నికల తర్వాత రెండేళ్ళకే మిత్రపక్షాలకు ఎన్డీయేలో ఉక్కపోత మొదలైంది. బీజేపీకి మిత్రపక్షంగా ఉంటే ఆ పార్టీ తమను కబలించేయడం తథ్యమని అవగతమైంది. ఇక 2019 ఎన్నికల్లో బీజేపీ సొంత బలం మరింతగా పెరిగి 303 కు చేరిన నేపథ్యంలో మోడీ షా డబులింజన్ మిత్ర పక్షాలను మెల్ల మెల్లగా సాగనంపే వ్యూహానికి మరింత పదును పెట్టింది. 2019 ఎన్నికల్లో, శివసేన, రామ్ విలాస్ పాశ్వాన్ పార్టీ లోక్ జన శక్తి, అకాలీ దళ్, అన్న డీఎంకే, జేడీ(యు)తో పాటుగా అప్నా దళ్, ఆల్ ఝార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ వంటి చిన్నాచితక పార్టీలు సహా మొత్తం తొమ్మిది పార్టీలు ఎండీఎ కూటమిలో ఉన్నాయి. ఎన్నికలో పోటీ చేసి, గెలిచాయి. అయితే ఆ తర్వాత రెండు సంవత్సరాలకే ప్రధాన మిత్ర పక్షాలు. శివసేన, అకాలీ దళ్, ఎల్జీపీ ఇలా ఒకొక్క పార్టీ బయటకు వెళ్లి పోయాయి.అలా వెళ్ళిపోయిన పార్టీలను అయినా, బీజేపీ వదిలేయలేదు. ఎల్జీపీని రెండు ముక్కలు చేసింది. ఒక వర్గాన్ని చేరదీసి రెండవ వర్గాన్ని నిర్వీర్యం చేసింది. ఇప్పుడు ఎల్జీపీ అస్తిత్వం కోల్పోయింది. రేపో మాపో బీజేపీలో విలీనం కావడమే తరువాయి అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఇక మహారాష్ట్రలో శివసేన పరిస్థితి తెలిసిందే. బీజేపీ ప్లాన్ సంపూర్ణం అయితే శివసేన సైతం త్వరలోనే చరిత్రగా మిగిలిపోతుంది. బీహార్ ముఖ్యమంత్రి జేడీయు నేత నితీష్ కుమార్ కూ పొగపెట్టినా ఆయన తెలివిగా ముందే మేల్కొని ఎన్డీయే నుంచి బయటకు వచ్చి ముఖ్యమంత్రి పదవిని నిలబెట్టుకున్నారు. ఇలా సంకీర్ణ ధర్మానికి తిలోదకాలిచ్చి, మిత్రధర్మాన్ని విస్మరించి భాగస్వామ్య పక్షాలను నిర్వీర్యం చేసే క్రతువును గత ఎనిమిదేళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగించిన బీజేపీకి 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట మరో సారి సంపూర్ణ అధికారంతో కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవడం కష్టసాధ్యమన్న సంకేతాలు బలంగా కనిపించడంతో మళ్లీ మిత్రపక్షాల కోసం వల విసురుతోంది.స్వయంగా దూరం చేసుకున్న తెలుగుదేశం వంటి పార్టీలను దువ్వుతోంది. నీకిది..నాకిది అన్న చందంగా బేరసారాలు సాగిస్తోంది. అయితే గత ఎనిమిదేళ్లుగా ఎన్డీయే భాగస్వామ్యపక్షాల విషయంలో బీజేపీ తీరును గమనించిన ప్రాంతీయ పార్టీలు బీజేపీకి దగ్గరై మరో సారి బలహీనమవ్వడానికి ముందుకు వస్తాయా అని పరిశీలకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మిత్రపక్షాల అస్థిత్వాన్ని దెబ్బతీసి, వాటిని నిర్వీర్యం చేసే ఎత్తుగడలను గత ఎనిమిదేళ్లుగా దగ్గర నుంచి చూసిన రాజకీయ పార్టీలు సాధ్యమైనంత వరకూ బీజేపీకి దూరంగా ఉండడమే మేలని భావిస్తున్నాయని విశ్లేషిస్తున్నారు. ఈ కారణంగానే బీజేపీ తనంత తానుగా స్నేహహస్తం చాచినా అందుకోవడానికి పార్టీలు ముందు వెనుకలాడు తున్నాయంటున్నారు.

### అనారోగ్యం బారినపడిన బాధితులకు

## అండగా నిలుస్తున్న మంత్రి వేముల

**మహిళ గుండె ఆపరేషన్ కోసం 3 లక్షల ఎల్ఓసి అందజేసిన మంత్రి వేముల**



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : అనారోగ్యం బారినపడి వైద్య ఖర్చులు భరించే ఆర్ధిక స్థోమత లేని బాధితులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారు. సీఎం సహాయనిధి నుండి కోట్ల రూపాయలు ఇప్పించి బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఏ ఆపద వచ్చినా తాను ఉన్నాననే ధైర్యాన్ని ఇస్తున్నారు.తాజాగా.. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం హాసకొత్తూరు గ్రామానికి చెందిన సిహెచ్.వరలక్ష్మి గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 3 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. 3 లక్షల ఎల్ఓసి కాపీ ని బాధిత మహిళ భర్త సిహెచ్. గంగాధర్ కు మంత్రి గురువారం హైదరాబాద్ లో అందజేశారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం చెప్పారు.నిరుపేదలమైన తమకు గుండె ఆపరేషన్ కొరకు 3లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాకు అండగా నిలిచారని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ప్రశాంత్ రెడ్డి గారి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

### మన పల్లెల రూపు రేఖలను మార్చిన పల్లె ప్రగతి

## సీఎం కేసీఆర్ సారధ్యంలో పల్లె ప్రగతి దేశానికే ఆదర్శం

**వేములవాడ ఎమ్మెల్యేచెన్నమనేని రమేష్ బాబు**




జగిత్యాల - ప్రభాత సూర్యుడు : పల్లెల్లో మంచి నీరు, రహదారులు, పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్య, రక్షణ, వనరుల యాజమాన్యం, సుపరిపాలన పల్లె ప్రగతి ద్వారానే సాధ్యమయ్యిందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు..తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా జిల్లా లోని మేడిపల్లి మండలం కొండాపూర్, విలాయతబాద్, మాచాపూర్ గ్రామాలలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గణనీయమైన మార్పు జరిగిందని తెలంగాణ ఉద్యమంలో సకల జనులు అందరం కలిసి పోరాడి కేంద్రాన్ని ఒప్పించి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకొని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నామని అన్నారు. తెలంగాణ సాధించుకొని పది సంవత్సరాలు అవుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో దశాబ్ది ఉత్సవాలు జరుపు కుంటున్నామని దానిలో భాగంగా నేడు పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా నాడు పల్లెలు ఎలా ఉండే నేడు ఎలా ఉన్నాయిని మనకు అనేది మన కళ్ళముందే కనిపిస్తోందని అన్నారు. ఒక్క కొండాపూర్ గ్రామంలో 6,000 క్వింటల వరి ధాన్యం పండితే నేడు 16 వేల క్వింటల్లా వరి ధాన్యం పండుతోందంటే మాములు విషయం కాదని బాగా ఆలోచించాల్సిన విషయం అని ఆన్నారు. పండించిన వరి ధాన్యాన్ని కేంద్రం కొనలేమని చెబితే రైతుకు నష్టం కలగకూడదని ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొంటున్నదని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు అనుకోకుండా రైతు చనిపోతే ఐదు లక్షలు ఇచ్చే రైతు బీమా అంతేకాకుండా పల్లె ప్రకృతి వనాల ద్వారా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడు కుంటున్నామని అన్నారు. సాగునీరు తాగునీరు విద్య వైద్యం ఉపాధి రవాణా అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా వైకుంఠ దామాలు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, జిమ్ లు, పల్లె దవాఖానలు, మన ఊరు-మన బడి, ఇలా అన్ని రంగాలలో పల్లెలు సౌకర్యంగా ఆహ్లాదకరంగా మారుతున్నాయని అన్నారు. వచ్చే జులై మాసంలో గృహలక్ష్మి కార్యక్రమం ప్రారంభం కాబోతున్నదని 3 లక్షలతో ఎవరి జాగల వాళ్ళు ఇండ్లు కట్టుకునే విధంగా అలాగే బీసీ బంధు చేతివృత్తుల కులాల వారికి 1లక్ష రూపాయలు ప్రోత్సాహనీ అందించే కార్యక్రమం కూడా వచ్చే మాసంలో ప్రారంభమవుతుందని అలాగే దళితబంధు మొదటి దఫాలో 100 యూనిట్లు మంజూరు చేసుకున్నాం వచ్చే మాసంలో 1100ల దళితబంధు యూనిట్లు మంజూరు కాబోతున్నాయని పారదర్శకంగా అందరికీ అన్ని పథకాలు అందిస్తామని అన్నారు.ఆనంతరం విలాయతబాద్, మాచపూర్ గ్రామాలలో 40 లక్షలతో గ్రామ పంచాయతీ భావన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, ఎంపిపి దోనకంటి ఉమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదగిరి రమ్య, మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి గారు, సర్పంచ్లు,ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా బోనాలు : మంత్రి తలసాని





హైదరాబాద్ - పభాత సూర్యుడు : బోనాల ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని, అందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద వచ్చే నెల 9 వ తేదీన నిర్వహించే బోనాలు, 10 వ తేదీన నిర్వహించే రంగం, అంబారీ పై అమ్మవారి ఊరేగింపు నిర్వహణ, ఏర్పాట్ల పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఆషాడ బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని, నాటి నుండి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తూ ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, లక్షలాది గా వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో బోనాల ఉత్సవాలకు అరకొర ఏర్పాట్లు చేసేవారని పేర్కొన్నారు. మన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ప్రజలు సంతోషంగా, గొప్పగా జరుపుకోవాలనే ఆలోచనతోనే ప్రైవేట్ దేవాలయాలకు కూడా ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందిస్తుందని, ఇందుకోసం ఈ సంవత్సరం 15 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని వివరించారు.

### తెలంగాణ బీజేపీ
## రాష్ట్ర అధ్యక్షుడుగా బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

నడ్డా తెలంగాణలో పర్యటించనున్నారని తెలంగాణ బీజేపీ ఇన్చార్జ్ తరుణ్ చుగ్ తెలిపారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్లో జరిగే భారీ బహిరంగ సభలో నడ్డా పాల్గొననున్నారని తెలిపింది. అతి త్వరలో అమిత్ షా పర్యటన కూడా ఖరారు కానుందని వెల్లడించారు. వాయిదా పడిన పర్యటనను ఖమ్మంలోనే కొనసాగించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నేతలంతా సమిష్టిగా కలిసి ఎన్నికల సమరంలో ఉంటారని తరుణ్ చుగ్ పేర్కొన్నారు. పార్టీలో ముఖ్య నేతలు అందరికీ కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. రాష్ట్ర నాయకత్వం సమిష్టిగానే పనిచేస్తుందని తరుణ్ చుగ్ వెల్లడించారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేక సామాజిక మాధ్యమాల్లో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ల మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్నడం అభూత కల్పనగా కొట్టిపడేశారు. నితీష్ నేతృత్వంలో విపక్షాల భేటీకి కాంగ్రెస్తో పాటు తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా హాజరవుతున్నారన్నారు. దీనికి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారన్నారు. పై స్థాయిలో అంతా కలిసి పని చేస్తారని.. రాష్ట్రానికి వచ్చేసరికి విమర్శలు చేసుకుంటారన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ల సంస్కృతి ఇదేనన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్కు బీ టీంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో బీ టీంగా, కొన్నిసార్లు సి టీంలో కూడా కాంగ్రెస్ పార్టీనే పోటీ పడుతోందని తరుణ్ చుగ్ అన్నారు.

## జోగు రామన్నకాదు..జోకుడు రామన్న

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకునే పేదలకు రూ.5లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డల కష్టాలు తీరుస్తామని ఆయన స్పష్టం చేశారు.కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితేనే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్నారు. అధికారంలోకి రాగానే కర్ణాటకలో హామీలన్నీ కాంగ్రెస్ అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణలో కూడా మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పిస్తామన్నారు. తమ పథకాలను కేసీఆర్ కాపీ కొట్టాలని చూస్తున్నారని.. అయినా తెలంగాణ ప్రజలు కేసీఆర్ను నమ్మరన్నారు. “ఆదిలాబాద్లో 8 అసెంబ్లీ స్థానాలు మీరు గెలిపించండి.. రాష్ట్రంలో 80 అసెంబ్లీ స్థానాలు గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా.. తెలంగాణలో కాంగ్రెస్ను గెలిపించి సోనియమ్మకు జన్మదిన కానుక ఇద్దాం” అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.షాద్నగర్ ప్రజలు కాంగ్రెస్ను ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి షాద్నగర్ ప్రజలు రెండుసార్లు మోసపోయార న్నారు. కర్ణాటకలో బీజేపీ ఎన్ని కుయుక్తులు చేసినా ప్రజలు కాంగ్రెస్ను గెలిపించారని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో కూడా కేసీఆర్కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. తెలంగాణలో కాంగ్రెస్కు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని.. నిత్యం ప్రజల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### బాసర ట్రిపుల్ ఐటీలో
## మరో విద్యార్థిని మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు విద్యార్థినుల మృతి అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. దీనిపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి. వారం వ్యవధి లోనే మరో విద్యార్థిని చనిపోవడం బాసర ట్రిపుల్ ఐటీలో కలకలం రేగింది. రెండు రోజుల క్రితం పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న దీపిక అనే విద్యార్థిని మూత్రశాలలో ఉరి వేసుకొని బలవన్మ రణానికి పాల్పడింది. ఈ సంఘటన నుంచి తేరుకోక ముందే గురువారం వేకువజామున 2 గంటల ప్రాంతంలో పీయూసీ మొదటి సంవత్సరం చదువు తున్న 17 ఏళ్ల లిఖిత అనే విద్యార్థిని వసతి గృహం నాలుగో అంతస్తు నుంచి కిందపడి చనిపోయింది. అయితే లిఖితకు తీవ్ర గాయాలు కాగా.. విషయం గుర్తించిన విద్యార్థినులు యాజమా న్యానికి తెలిపారు. స్పందించిన యాజమాన్యం వెంటనే బాలికను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత భైంసా ఆసుపత్రికి.. మెరుగైన వైద్యం కోసం మళ్లీ నిర్మల్ కు పంపించారు. అయితే లిఖిత అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.అయితే లిఖితది ఆత్మహత్య, హత్యా అనేది తెలియట్లేదు. ట్రిపుల్ ఐటీ అధికారులు మాత్రం ప్రమాదవశాత్తు జరిగిందని చెబుతున్నారు.

ప్రమాదమా, కావాలనే లిఖిత బలవన్మరణానికి పాల్ప డిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. లిఖిత స్వస్థలం సిద్దిపేట జిల్లా గజ్వేల్. బుర్ర రాజు, రేణుక దంపతుల పెద్ద కుమార్తె. గజ్వేల్ లో మిర్చిబండి నిర్వహిస్తూ.. రాజు పిల్లలను చదివించుకుంటున్నాడు. వారం రోజుల క్రితమే లిఖిత హాస్టల్ కు వెళ్లిందని... ఇంతలోనే ఇలా జరగడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



పంచాయతీ కార్మికులను ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్ రెడ్డి, లోయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో హర్షం తెలిజేస్తున్న ప్రజలు

మంచాల-ప్రభాత సూర్యుడు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవాలను మంచాల మండలంలోని కొర్రవాని తాండ మరియు లోయపల్లి గ్రామాలలో ఘణంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమాలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలోని గ్రామాలు దేశానికే ఆదర్శమని, గ్రామాలు అభివృద్ధి చెందినపుడే దేశం సస్యస్యామలంగా ఉంటుందనే ఆలోచనలతో పల్లెల సమగ్ర అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టారని, పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మారాయని అన్నారు.

దేశంలో ఏ రాష్టాలలో లేని విధంగా ప్రతీ పల్లెల్లో స్మశానవాటిక, ప్రకృతి వనాలు నిర్మించుకున్నామని తెలిపారు. నేడు తెలంగాణ పల్లెలు మౌలిక వసతులతో, పరిశుభ్రతతో, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణాలతో దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఉత్తమ సేవా పత్రాలను అందజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామ శాఖ అధ్యక్షుడు జానయ్య తల్లిని ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటా చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చెంద్రయ్య, ఎంపిపి నర్మద, సర్పంచ్లు, ఎంపీటీసీలు మండల అధ్యక్షుడు చీరాల రమేష్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బండరావిరాల గ్రామంలో ఘణంగా నిర్వహించారు. సర్పంచ్ కవాడి శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు పద్మ, క్రిష్ణవేణి, అరుణ్ కుమార్, శివశంకర్, మనోహర్, సంతోష, హేమ శివరామక్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి నవనీత, ప్రత్యేక అధికారి తదితరులు పాల్గొన్నారు.

– అబ్దుల్లాపూర్‌మెట్ –

ప్రభాత సూర్యుడు

### తెలంగాణ పల్లెలు దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తాయి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



వివిధ అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి ప్రారంభిస్తున్న కిషన్ రెడ్డి తదితరులు

యాచారం – ప్రభాత సూర్యుడు : తెలంగాణలలోని గ్రామాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె ప్రగతి సందర్భంగా 3.46 కోట్ల రూపాయలు నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. యాచారం మండలంలోని తక్కల్లపల్లి తండ గ్రామంలో 20లక్షల రూపాయల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం నందివనపర్తి గ్రామంలో 2.35 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసారు.

# పల్లెల అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్



జగిత్యాల – ప్రభాత సూర్యుడు : తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం పల్లె అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు..గురువారంజగిత్యాల రూరల్ మండల గొల్లపల్లె గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత తో కలసిభూమి పూజ చేశారు.. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్తమ సేవలు అందించినగ్రామ సపాయి కార్మికుడు రౌట్ల లక్ష్మన్ ను సన్మానించారు..అంతకు ముందు గ్రామంలో సారగమ్మ దేవత నుఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్ లుదర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పల్లెల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందన్నారు.గతంలో తెలంగాణ యాస,భాష,సంస్కృతి అణచివేతకు గురి అయిందన్నారు.తెలంగాణ రాష్ట్రం కోట్లాడి తెచ్చుకున్న ముఖ్యమంత్రి పల్లెల అభివృద్ది కి పక్కా ప్రణాళిక ముందు కెళ్తున్నారన్నారు. గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలు గా భావించి గ్రామాల అభివృద్ది కి చెరువులు, పార్కులు, కంపోస్టు షెడ్డు,రైతు బంధు,భీమా, వైకుంఠ ధామం తదితర కార్యక్రమాలు చేపట్టారన్నారు. గొల్లపల్లి నూతన గ్రామపంచాయతీకి తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు 5 కోట్ల 18 లక్షలు నిధులు మంజూరు చేశామని అన్నారు.కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం ద్వారా గ్రామంలో 11 మంది లబ్ధిదారులకు 10,26,000వేల అందజేశామని తెలిపారు.110 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు 52 లక్షలు రైతుబంధు ద్వారా మంజూరయ్యాయనన్నారు. ఇద్దరు రైతులు వివిధ కారణాలతో మరణిస్తే ఒక్కొక్కరిగా 5 లక్షల చొప్పున 10 లక్షల మంజూరు చేశామని తెలిపారు.గ్రామంలో 54 మందికి ఆసరా పింఛన్ల ద్వారా నెలకు 1,11,000 చొప్పున 81 లక్షలు అంద జేశామని అన్నారు.42 మంది కి గొర్ల యూనిట్ లు అందజేసి,కుల వృత్తులు భరోసా కల్పిస్తున్నామన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందన్నారు. ఆసరా పెన్షన్ 2 వేల చొప్పున ఇవ్వడం ద్వారా నేడు వృద్దులు గౌరవంతో బతికే పరిస్తితి ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం నిలుస్తున్నాయన్నారు. దేశంలో కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు. 800 కోట్లు ఇథనాలు ఫ్యాక్టరీ వల్ల నష్టం అని ప్రతి పక్ష నాయకులు ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు.గతంలో పల్లెల్లో సాగు,తాగు నీళ్ళు లేని పరిస్తితినేడు మిషన్ కాకతీయ,భగీరథ తో నీటి గోస తీరిందన్నారు.రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట చేసిందన్నారు.ఆనంతరంజడ్పీ చైర్మన్ మాట్లాడుతూ...గొల్ల కురుమలు కుల వృత్తులు అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేశారన్నారు.గొల్లపల్లె లక్కీ గ్రామం తనకు అని అన్నారు.జడ్పీటీసీగా ఎన్నికల ప్రచారం గొల్లపల్లె నుండి ప్రచారం చేయటం జరిగిందని గుర్తుచేశారు.గ్రామాలకు సీసీ రోడ్లు,డ్రైనేజీ ,హైమాస్ లైట్స్,ట్రాక్టర్ టాంకర్ మంజూరు చేశామన్నారు.రాష్ట్రంలో పచ్చదనం,పరిశుభ్రం పై ప్రత్యేక దృష్టి సారించినట్లుచెట్ల పెంచడం ప్రతి ఒక్కరి భాధ్యత అని ఆన్నారు.వాతావరణ సమతౌల్యాన్ని చెట్లు కాపాడతాయిని,హరిత హారం కార్యక్రమాన్ని ఆడబిడ్డలు భాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలన్నారు గ్రామంలో కంపోస్టు షెడ్డు,పల్లె ప్రకృతి వణం,వైకుంఠ దామం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు..కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాశ్,ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, పాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి,ఎంపీటీసీ మమత,ఉప సర్పంచ్ తిరుపతి, జెడ్పీ సీఈఓ రామాంజనేయులు,ఎంపిడిఓ రాజేశ్వరి, ఎమ్మార్వో నవీన్,ఎంపీవో రవి బాబు,డీఈ మిలింధ్,ఏఈ రాజ మల్లయ్య ,సర్పంచులు బుర్ర ప్రవీణ్, సరోజన మల్లారెడ్డి, సదాశివ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,శ్రీకాంత్, ప్రవీణ్, మల్లారెడ్డి, రాజు,యాదవ సంఘం అధ్యక్షులు గంగ మల్లయ్య, గంగ నీలయ్య,, నాయకులు, అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

## అప్పట్లో ఖమ్మం రైతులకు ..
## ఇప్పుడు భువనగిరి రైతులకు బేడీలు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు : బీఆర్ఎస్ నాయకులను కలవడానికి వెళ్తే బేడీలు వేస్తారా అంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... రైతుల చేతులకు బేడీలు వేసి వాళ్ళు రైతులే కాదని బుకాయిస్తారా అని నిలదీశారు. తెలంగాణలో రైతులకున్న కష్టాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. అప్పట్లో ఖమ్మం రైతులకు బేడీలు వేశారని.. ఇప్పుడు భువనగిరి రైతులకు బేడీలు వేశారన్నారు. రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసేవాళ్ళు దేశంలో రైతు రాజ్యం తెస్తారా అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు ఉంటాయా అంటూ నిలదీశారు. రైతుల భూములు కబ్జా చేసేవాళ్ళని అందలం ఎక్కిస్తూ ప్రశ్నించిన రైతులకు బేడీలా అంటూ మండిపడ్డారు. ధరణి పేరిట బీఆర్ఎస్ నేతలు భూముల కొల్లగొడుతున్నారని ఆరోపించారు. కొందరు కలెక్టర్లు ధరణి పేరుపై పేదల భూముల్లో స్కాం చేస్తున్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా జూలై 2న రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ జరుగుతుందన్నారు. యువతి యువకులు, విద్యార్థులు జూన్1 వరకు ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని మహేష్ కుమార్ పేర్కొన్నారు.

## నల్లకుంట మాజీ కార్పొరేటర్ శ్రీదేవి
# ఇంటిని ముట్టడించిన కాలేరు అనుచరులు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు :

నల్లకుంట మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి ఇంటిని దళిత సంఘాలు ముట్టడించాయి.

దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పై శ్రీదేవి భర్త గరిగంటి రమేష్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గరిగంటి రమేష్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దగ్ధం చేశారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లబ్దిదారుల నుంచి రూ. 3 లక్షలు కమిషన్ తీసుకున్నారని రమేష్



ఆరోపించడంపై దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రమేష్ ఆరోపణలు రుజువు చేయాలని, దళితులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రమేష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేయాలన్నారు.

రమేష్ బీఆర్ఎస్‌లో ఉంటూనే బీజేపీకి అమ్ముడుపోయారని దళిత సంఘాలు విమర్శించాయి.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com